భారతదేశంలో పరిశ్రమల అభివృద్ధి

గ్రూప్-2 జనరల్ స్టడీస్ పేపర్లో భౌగోళిక శాస్త్రం నుంచి సుమారు 20 నుంచి 25 ప్రశ్నలు వచ్చే అవకాశముంది. ఇందులో 10 నుంచి 15 ప్రశ్నలు భారతదేశానికి సంబంధించి ఉంటాయి. మిగిలిన ప్రశ్నలు ఆంధ్రప్రదేశ్, ప్రపంచ భౌగోళికశాస్త్ర విభాగాల నుంచి అడిగే అవకాశం ఉంది. భారతదేశానికి సంబంధించి నైసర్గిక స్వరూపం, నదీ వ్యవస్థలు, ఖనిజాలు, పరిశ్రమలు, వ్యవసాయం, రవాణా వ్యవస్థ, జనాభా, భాష, తెగలు మొదలైన అంశాల నుంచి ఎక్కువగా ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది.

వ్యవసాయాధారిత పరిశ్రమలు:

భారతదేశంలో పారిశ్రామిక రంగానికి వ్యవసాయాధారిత పరిశ్రమలు వెన్నెముక. నూలు వస్త్ర, చక్కెర, జనపనార పరిశ్రమలు ఈ తరగతికి చెందుతాయి. మొత్తం పారిశ్రామికోత్పత్తిలో వీటి వాటా 40 శాతా నికి పైగా ఉంటుంది. చక్కెర పరిశ్రమ చెరకు పండించే ప్రాంతాలలో కేంద్రీకృతమై ఉంటుంది.

ఉదా: ఉత్తరప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, గుజరాత్, కర్ణాటక.

మన దేశంలో చక్కెర కర్మాగారాలు చిన్నవి. ఇవి వందల సంఖ్యలో ఉన్నాయి. ఉత్తరప్రదేశ్, బీహా ర్‌లలో కర్మాగారాలు బెల్లం, ఖండసారీ చక్కెరను ఎక్కువగా ఉత్పత్తి చేస్తాయి. వీటిలో కాలం చెల్లిన యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. దక్షిణ, పశ్చిమ భారతదేశంలోని కర్మాగారాలు ఆధునికమైనవి. వీటి ఉత్పాదకత ఎక్కువ. భారతదేశంలో పారిశ్రామికీకరణ నూలువస్త్ర పరిశ్రమతోనే ప్రారంభమైందని చెప్పవచ్చు. బొంబాయి, అహ్మదాబాద్, సూరత్‌లలో స్థానిక పార్శీ, భటియా వ్యాపారస్తులు వీటిని స్థాపించారు. తర్వాత క్రమంగా మహారాష్ట్ర, గుజరాత్‌ల్లోని అంతరాభాగా ల్లోకీ విస్తరించాయి. **ఉదా:** జామ్‌నగర్, రాజ్‌కోట్, నాసిక్, జల్‌గావ్, షోలాపూర్.

స్వాతంత్ర్యానంతరం నూలువస్త్ర కర్మాగారాలు దక్షిణ, ఉత్తర భారతదేశంలోకి విస్తరించాయి. తమి ళనాడులోని కోయంబత్తూరు, మధురై, తిరుప్పూర్, చెన్నై, సేలం ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూరు, మురాదా బాద్, మోడీనగర్, రాజస్థాన్‌లోని జైపూర్, ఉదయ్‌పూర్, కోట, మధ్యప్రదేశ్‌లోని ఇండోర్, గ్వాలియ ర్‌లలో భారీ నూలువస్త్ర కర్మాగారాలు ఏర్పాటయ్యాయి.

జనపనార పరిశ్రమ ప్రధానంగా పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ బేసిన్ ప్రాంతంలో కేంద్రీకృతమై ఉంది. స్థానికంగా విస్తారంగా జనుము పండించటం, జల రవాణా, బొగ్గు లభ్యత ఇందుకు ప్రధాన కారణం. మొదటి జనపనార మిల్లు రిస్రాలో స్థాపిం చారు. కూకినార, నైహతి, లీలూ, బడ్జ్‌బడ్జ్, ఫోర్ట్‌గ్లా స్టర్‌లు ఇతర కేంద్రాలు. అస్సాంలోని ధుబ్రి, గౌహతి, బీహార్‌లోని కతిహార్, ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్, ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు, నెల్లిమర్లలో కూడా జనపనార మిల్లులు ఉన్నాయి. ఉన్నివస్త్ర మిల్లులు వీటికి డిమాండ్ (మార్కెట్) ఉండే జమ్మూ కాశ్మీర్, రాజస్థాన్, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో స్థాపించారు. ధారీవాల్, అమృత్‌సర్ (పంజాబ్) శ్రీనగర్ జమ్మూ కాశ్మీర్, చురు, జైపూర్ (రాజస్థాన్), ముంబయిలలో పెద్ద మిల్లులు ఏర్పాటయ్యాయి.

ఖనిజాధారిత పరిశ్రమలు:

సిమెంటు, ఇనుము-ఉక్కు ముఖ్య మైన ఖనిజాధారిత పరిశ్రమలు. ఇవి ప్రధానంగా ముడిసరకులు లభించే ప్రాంతాలలోనే అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాంతాలలో కూడా జాతీయ రహదారులు, రైలు మార్గాల వెంబడే ఈ కర్మాగారాలు స్థాపించారు. 1904లో చెన్నైలో మొదటి సిమెంటు కర్మాగారాన్ని స్థాపించారు. గుజరాత్‌లోని పోర్‌బందర్,

మధ్యప్రదేశ్‌లోని కట్ని, రాజస్థాన్‌లోని లఖేరీలలో భారీ కర్మాగారాల స్థాపనతో భారతదేశంలో ఆధునిక సిమెంటు పరిశ్రమకు పునాది పడిందని చెప్పవచ్చు. మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, గుజరాత్‌లు సిమెంటును ఉత్పత్తి చేసే ముఖ్య రాష్ట్రాలు.

మధ్యప్రదేశ్ : జబల్‌పూర్, కట్ని, సాత్నా, రేలా
గుజరాత్ : పోర్‌బందర్, సిక్కా, ద్వారకా, భుజ్
తమిళనాడు : మధుకరణి, పులియార్, ఆలంగులం
ఆంధ్రప్రదేశ్ : బసంత్‌నగర్, మంచిర్యాల, యర్ర గుంట్ల, జగ్గయ్యపేట, తాడిపత్రి
కర్ణాటక: నరసింహపూర్, వాడి, గుల్బర్గా, రాయచూర్.

స్వాతంత్ర్యం వచ్చే నాటికే జంషెడ్‌పూర్, బర్న్‌పూర్, భద్రావతిలలో సమీకృత ఉక్కు కర్మాగారాలు ఉన్నాయి. తర్వాత జర్మనీ, యూకే సోవియట్ యూనియన్‌ల సాంకేతిక పరిజ్ఞానంతో రూర్కెలా, దుర్గాపూర్, బిలాయ్, బొకారోలలో ఆధునిక ఉక్కు కర్మాగారాలను స్థాపించారు. సేలం లో అల్లాయ్ స్టీల్ కర్మాగారాన్ని నిర్మించారు. చివరగా విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం నిర్మించారు. జంషెడ్‌పూర్ (TISCO) మినహా మిగిలినవన్నీ ప్రభుత్వ రంగంలోనే ఉన్నాయి. ఇటీవల ప్రభుత్వం ప్రైవేటు రంగంలో మినీ, భారీ ఉక్కు కర్మాగారాల ఏర్పాటును ప్రోత్సహిస్తోంది. ప్రపంచ మార్కెట్‌లో ఉక్కుకు బాగా గిరాకీ పెరిగి ధరలు పెరగటంతో ఇటీవల ప్రైవేటు ఉక్కు రంగం పెట్టుబడులను ఆకర్షిస్తోంది. టాటా, మిట్టల్ వంటి పారిశ్రామికవేత్తలు భారత్‌లో భారీ ఉక్కు కర్మాగారాల స్థాపనకు ఉత్సాహం చూపిస్తున్నారు.

అటవీ ఆధార పరిశ్రమలు:

కాగితపు గుజ్జు, కాగితం తయారీ పరిశ్రమలు అటవీ ఆధారితమైనవి. ఇవి కాగితానికి డిమాండ్ ఉండే పెద్ద నగరాలు లేదా అటవీ సమీప ప్రాంతాలలో అభివృద్ధి చెందుతాయి. ధుబ్రి, నేవాగావ్(అస్సాం), టిటాగఢ్, కలకత్తా(పశ్చిమబెంగాల్) హోషంగా బాద్, రట్లాం(మధ్యప్రదేశ్), రాజగంగానగర్ (ఒరిస్సా), క ళ్యాణి, విక్రోలి, బల్లార్‌పూర్, నాసిక్ (మ హారాష్ట్ర), దండేలి, బెళ గోళ, మైసూరు (కర్ణాటక), రాజమం డ్రి, భద్రాచలం, సిర్పూర్(ఆంధ్రప్రదేశ్)లలో కాగితం పరిశ్రమలు ఏర్పా టయ్యాయి. చక్కెర కర్మా గారాలకు అనుబంధంగా బాగాస్ ఆధారిత మినీ కాగితం కర్మాగారాలు మహారాష్ట్రలో పని చేయటం ప్రారంభించాయి.

ప్రాక్టీస్ ప్రశ్నలు:

1.దక్షిణ భారతదేశంలోని నూలువస్త్ర పరిశ్రమ ప్రధానంగా..?
ఎ) స్పిన్నింగ్ మిల్లులు బి) జిన్నింగ్ మిల్లులు సి) నేత మిల్లులు డి) మరమగ్గాలు

2.ఏటూరు నాగారం వద్ద ఉన్న కమాలపురం కర్మాగారం దేనికి సంబంధించింది?
ఎ) నూలు దారాల తయారీ బి) ఉన్ని దారాల తయారీ
సి) రేయాన్ దారాల తయారీ డి) మరమగ్గాలు

3.'సాక్చి ఐరన్ ఓర్ వర్క్స్' ఏ అధునాతన ఉక్కు కర్మాగారంగా రూపు దిద్దుకుంది?
ఎ) భద్రావతి బి) బొకారో సి) బర్న్‌పూర్ డి) జంషెడ్‌పూర్

4.ఒరిస్సాలోని ఏ ప్రాంతంలో ప్రైవేటు రంగంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు స్థానికంగా ప్రతి ఘటన ఎదురవుతోంది?
ఎ) నందిగ్రామ్ బి) జగత్‌సింగ్‌పూర్ సి) కటక్ డి) కోరాపుట్

5.కింది వాటిలో ఏ ఉక్కు కర్మాగారానికి కావల్సిన కోకింగ్ బొగ్గును ఆస్ట్రేలియా నుంచి దిగుమతి చేసుకుంటున్నారు?

ఎ) భద్రావతి బి) బొకారో సి) జంషెడ్‌పూర్ డి) విశాఖపట్నం

6. టాటా కంపెనీకి చెందిన నానో కార్ల ఉత్పత్తి కర్మాగారం ఎక్కడ ఉంది?

ఎ) నందిగ్రామ్ బి) సింగూర్ సి) దుర్గాపూర్ డి) కలకత్తా

7.ఉత్తరప్రదేశ్‌లోని సహ్రాన్ పూర్ ప్రాంతం ఏ పరిశ్రమకు ప్రసిద్ధి?

ఎ) రసాయన పరిశ్రమ బి) తోళ్ల పరిశ్రమ సి) నూలు వస్త్ర పరిశ్రమ డి) చక్కెర పరిశ్రమ

8.దక్షిణ భారతదేశపు మాంచెస్టర్‌గా ప్రసిద్ధి చెందిన నగరం ఏది?

ఎ) చెన్నై బి) బెంగళూరు సి) కోయంబత్తూరు డి) చీరాల

9.గాజు పరిశ్రమకు భారతదేశంలో ప్రసిద్ధి చెందిన పట్టణం ఏది?

ఎ) మురాదాబాద్ బి) ఫిరోజాబాద్ సి) మీర్జాపూర్ డి) ముర్షీదాబాద్

10. భారతదేశంలో సిమెంటు కర్మాగారాలు ఏ రైల్వేమార్గం వెంబడి కేంద్రీకృతమై ఉన్నాయి?

ఎ) అహ్మదాబాద్-జైపూర్ బి) ఢిల్లీ-కాన్పూర్

సి) చెన్నై-కోయంబత్తూర్ డి) జబల్‌పూర్-వారణాసి

11. జతపరచండి?

ఎ) సూరత్ 1) కాగితపు పరిశ్రమ

బి) వడోదరా 2) రసాయన పరిశ్రమలు

సి) నాసిక్ 3) డైమండ్ కటింగ్-పాలిషింగ్

డి) పుణే 4) ఆటోమొబైల్స్

	ఎ	బి	సి	డి
ఎ)	3	2	4	1
బి)	3	2	1	4
సి)	2	3	4	1
డి)	2	3	1	4

12. ఆంధ్రప్రదేశ్‌లోని ఏ పరిశ్రమ అభివృద్ధి జాతీయస్థాయిలో చెప్పుకోదగ్గ రీతిలో ఉంది?

ఎ) సిమెంటు బి) కాగితం సి) నూలు వస్త్రాలు డి) ఇనుము-ఉక్కు

13. కింది వాటిలో చమురు శుద్ధి కర్మాగారం లేని ప్రదేశం?

ఎ) మధుర బి) నుమాలిగఢ్ సి) బరౌని డి) పాట్నా

14. కింది వాటిలో H.M.T. కర్మాగారం లేని ప్రదేశమేది?

ఎ) పింజోర్ బి) కాలమస్సేరి సి) భోపాల్ డి) హైదరాబాద్

15. జతపరచండి?

ఎ) తణుకు 1) చక్కెర

బి) సారపాక 2) సిమెంటు

సి) పాల్వంచ 3) కాగితం

డి) యర్రగుంట్ల 4) స్పాంజ్ ఐరన్

	ఎ	బి	సి	డి
ఎ)	1	4	3	2

బి) 1 3 4 2

సి) 1 3 2 4

డి) 2 3 1 4

జవాబులు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15
A	C	D	B	A	B	D	C	B	D	B	A	D	C	B